నేటి కందం- నేటికి అందం

ఉపరాష్ట్రపతిగ కల్లా
కపటమ్ములు లేని వ్యక్తి గావలె ననుచున్
తపియించగ నీ దినమున
నపురూపమ్మగుచువచ్చె నవకాశమ్మే

(భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక 9-9-2025)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

కారంతా చెడిపోయి
కదులలేని పరిస్థితి
ఉద్యమాల పార్టీకేల
ఉనికిపోయే దుస్థితి
బయట ఇంట రాజకీయ
బలహీనం సుస్థిరత
స్వయంకృత అపరాధం
చేకూర్చిన అస్థిరత

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ మంగళవారం 9-9-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :32 సంచిక:32 పేజీలు:6 వెల: రూ.1/-

## మేడారం అభివృద్ధికి వంద రోజుల ప్రణాళిక రూపొందించాలి : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 8: వంద రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లో మేడారం అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మేడారం మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తిగా సహజ సిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్‌లతోపాటు పార్కింగ్ వసతులు కల్పించాలన్నారు. భవిష్యత్ అవసరాలు దృష్టిలో ఉంచుకొని జంపన్నవాగులో నీరు నిలిచేలా ఏరియాల వారీగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ వారంలో మేడారానికి వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేపడుతానని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.

మేడారం అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించడంతోపాటు స్థానికంగా ఉన్న నిపుణులు, పూజారుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్‌లను పరిశీలించారు. సమీక్షలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిఎం ఇంటితో పాటు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు

తిరువనంతపురం సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేరళ రాష్ట్రంలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపింది. సోమవారం ఉదయం కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురం జిల్లా కోర్టు అధికారిక ఇ మెయిల్‌కు ఓ మెసేజ్ వచ్చింది. సిఎం పినరాయ్ విజయన్ అధికారిక నివాసంతో పాటు జిల్లా కోర్టులో బాంబు ఉందంటూ ఆ ఇ మెయిల్‌లో రాసి ఉంది. దీంతో వెంటనే బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ జాగిలాలతో మోహరించింది. కోర్టు లోపల, చుట్టుపక్కల ప్రాంతాలు, సిఎం అధికారిక నివాసంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు కానీ, అనుమానస్పద వస్తువులు కానీ దొరకలేదని పోలీసులు తెలిపారు. బెదిరింపు ఇ మెయిల్ పంపిన వ్యక్తిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే ఈ ఏడాదిలో ఇప్పటివరకూ కేరళ రాష్ట్రంలో 28 సార్లు బాంబు బెదిరింపులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. సిఎం నివాసంతో పాటు రాజ్‌భవన్, ఎయిర్‌పోర్టు, కోర్టులలో బాంబులు పెట్టినట్లు మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు అధికారికంగా విడుదల చేసిన నోట్‌లో పేర్కొన్నారు.

## ఆదిలాబాద్ సిమెంటు ప్లాంటును పునరుద్ధరించాలి

### -మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 8:ఖాయిలా పడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదిలాబాద్ ప్లాంటును పునరుద్ధరించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిసిఐ సీఎండీ సంజయ్ బంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సిసిఐ కోరుతోందని, త్వరలోనే దీనిపైన తమ అభిప్రాయాలను అందచేస్తామని వెల్లడించారు. రెండు వేల ఎకరాల్లో నాణ్యతతో కూడిన సున్నపురాయి గనులు ఉన్నందున



తదితరులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో పునరుద్ధరణ ప్రతిపాదనలపై శ్రీధర్ బాబు చర్చించారు. ప్లాంటును ఆధునిక యంత్రాలతో పునరుద్ధరించడానికి రూ.2 వేల కోట్లు అవసరమవుతాయని సిఎండి చెబుతున్నారని, అది జరిగితే మూడు వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు.కేంద్రం ప్రతిపాదిస్తున్నట్టుగా ప్లాంటు ప్రైవేటీకరణను (డిస్ ఇన్వెస్ట్ మెంటును) తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పునరుద్ధరణకు ప్లాంటు నిర్వహణ అసాధ్యమేమీ కాదని శ్రీధర్ బాబు చెప్పారు.సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐజి ఎండీ శశాంక తాండూరు సిసిఐ ప్లాంట్ జిఎం శరద్ కుమార్, సిసిఐ రీజినల్ మేనేజర్ ఉమేశ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారిలు కూడా సమావేశానికి హాజరై తమ సూచనలను వెల్లడించారు.

## ఈఈపీసీ ఇండియా వజ్రోత్సవ వేడుకలకు హాజరైన భారత రాష్ట్రపతి

### -భారతదేశాన్ని అగ్రగామి నూతన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ:




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:న్యూఢిల్లీలో ఇవాళ(సెప్టెంబర్ 8, 2025) జరిగిన ఇంజినీరింగ్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(ఈఈపీసీ) వజ్రోత్సవ వేడుకలకు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రాచీన కాలంలో ఆధ్యాత్మిక, వాణిజ్య రంగాల్లో భారతదేశం ప్రపంచానికి నాయకత్వం వహించిందని అన్నారు. పరిజ్ఞానంలోనూ, వాణిజ్యంలోనూ భారత్ ను మళ్లీ అగ్రస్థానంలో నిలపడానికి పౌరులందరూ సంకల్పం తీసుకోవాలని పేర్కొన్నారు. ఆర్థిక రంగంలో ముఖ్యమైన భాగస్వాములుగా ఈ సంకల్పాన్ని పట్టుదలతో స్వీకరించాలని తెలిపారు.

గత పదేళ్లలో భారతదేశ ఇంజినీరింగ్ ఎగుమతుల విలువ 70 బిలియన్ డాలర్ల నుంచి 115 బిలియన్ డాలర్లకు పైగా చేరినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పదేళ్లలో అంతర్జాతీయ వాణిజ్యంలో ఎన్నో ఒడుదొడుకులు ఉన్నప్పటికీ ఎగుమతుల్లో ఈ వృద్ధి సాధించటం గర్వించదగినదన్నారు. ఈ ఘనతని సాధించినందుకు ఈఈపీసీని అభినందించారు.

అంతర్జాతీయ మార్కెట్, భారతదేశ ఉత్పత్తులకు మధ్య వారధిగా ఈఈపీసీ పనిచేస్తుందని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచ వాణిజ్య కార్యకలాపాల్లో భారతదేశం, భారత పారిశ్రామికవేత్తల పాత్రను నిరంతరం విస్తరించాలని ఈఈపీసీని కోరారు. ప్రపంచ వాణిజ్య క్రమం, అంతర్జాతీయ ఆర్థిక క్రమాల్లో జరుగుతున్న మార్పుల కారణంగా, దీని పాత్ర మరింత ముఖ్యమైనదని స్పష్టం చేశారు.

మన దేశంలోని అసాధారణ సామర్థ్యాలను ఉపయోగించుకుని, ప్రపంచ వాణిజ్యంలోని సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఏడు దశాబ్దాలుగా భారతదేశ ఇంజనీరింగ్ ఎగుమతుల గమ్యస్థానాలు గణనీయంగా మారాయని చెప్పారు. ఈ మార్పు ప్రక్రియను ఈఈపీసీ కొనసాగించాలని, 'నేషన్ ఫస్ట్' స్ఫూర్తితో భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.

తక్కువ ధరలకు అధిక నాణ్యత గల ఇంజనీరింగ్ సేవలు, ఉత్పత్తులు భారతదేశానికి గొప్ప బలమని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీల ప్రపంచ స్థాయి కార్యాలయాలు భారతదేశంలో ఉన్నాయన్నారు. ఈఈపీసీ వంటి వాటాదారులు తగినంత ప్రోత్సాహకాలు, సరైన వ్యవస్థను అందించి, భారతదేశాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా మార్చాలనే ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. ప్రపంచ ఆర్థిక, వాణిజ్య నిపుణులు.. ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల గురించి చర్చిస్తారని, ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలే ప్రపంచంలో అత్యంత పోటీతత్వంతో, సంపన్నంగా ఉంటాయని తెలిపారు. మన దేశంలో ఉన్న ప్రతిభ, శక్తికి అనుకూలమైన వ్యవస్థను అందించి, భారతదేశాన్ని ప్రముఖ ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ప్రతిజ్ఞ చేయాలని ఈఈపీసీ భాగస్వాములకు పిలుపునిచ్చారు.

## ఆసియా కప్-2025లో భారత పురుషుల హాకీ జట్టు అసాధారణ విజయం.. ప్రధానమంత్రి అభినందనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:బీహార్‌లోని రాజ్‌గిర్‌లో నిర్వహించిన ఆసియా కప్-2025లో అద్భుత గెలుపును సొంతం చేసుకున్న భారత పురుషుల హాకీ జట్టుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. "గతంలో విజేతలైన దక్షిణ కొరియా జట్టుపై ఆధిపత్యాన్ని సాధించిన కారణంగా ఈ విజయం మరింత ప్రత్యేకమైంద"ని శ్రీ మోదీ అభివర్ణించారు.

సామాజిక మాధ్యమం "ఎక్స్"లో ప్రధానమంత్రి ఇలా పేర్కొన్నారు:

"బీహార్‌లోని రాజ్‌గిర్‌లో నిర్వహించిన ఆసియా కప్-2025లో మన పురుషుల జట్టు వైభవోపేత విజయాన్ని చేజిక్కించుకొన్నందుకు ఇవే అభినందనలు. గతంలో విజేతగా ఉన్న దక్షిణ కొరియాపై వారు పైచేయి సాధించారు కాబట్టి, ఈ గెలుపు మరింత గొప్పది.

భారత హాకీనే కాక భారతీయ క్రీడారంగం కూడా ఎంతో సంతోషించదగ్గ ఘడియ ఇది. మన క్రీడాకారులు తరచూ విజయాలను అందుకుంటూ, దేశానికి మరింత కీర్తిని సంపాదించి పెట్టాలని నేను ఆకాంక్షిస్తున్నాను."

## తలసరి ఆదాయంలో, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్

### -డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తలసరి ఆదాయంలో, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకర్ల సమావేశంలో భట్టి మీడియాతో మాట్లాడారు. వార్షిక రుణ ప్రణాళికలో మొదటి క్వార్టర్లోనే 33.64 శాతం వృద్ధి సాధించిందని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని బ్యాంక్ అధికారులకు సూచించారు.ఆస్తుల తాకట్టు, ఫిక్స్ డ్ డిపాజిట్లు చేయండని రైతులను ఒత్తిడి చేయవద్దని అన్నారు. వ్యవసాయ రంగాన్ని, ఆర్థిక వ్యవస్థను వెన్నెముకగా తెలంగాణ భావిస్తుందని తెలియజేశారు. రైతుల పక్షాన రుణమాఫీ, రైతు భరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశామని, రూ.30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని పేర్కొన్నారు. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క ప్రశంసించారు.

## కవిత విషయంపై తొలిసారి పెదవి విప్పిన కెటిఆర్

### -పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారు

### -ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదు

హైదరాబాద్ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత ఆమె తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇప్పటివరకూ మాట్లాడలేదు. అయితే, తొలిసారిగా ఈ విషయంపై ఆయన స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు.పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి : శశికళ



నల్గొండ, సెప్టెంబర్ 8:విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నల్లగొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు శశికళ అన్నారు.

సోమవారం రాత్రి కట్టంగూర్‌లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి భోజనం, రికార్డులను పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థులు ఇష్టంగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఆమె వెంట ఏఎస్‌డబ్ల్యూఓ స్వామి, వసతి గృహ సంక్షేమ అధికారి గుజ్జుల శంకర్‌రెడ్డి, సిబ్బంది నర్సింహ్మా, వెంకట్ రెడ్డి ఉన్నారు.

## ఆస్ట్రేలియాలో మల్లెపూలపై నిషేధం





న్యూ డిల్లీ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మల్లెపూలు తీసుకెళ్లినందుకు మలయాళ నటి నవ్య నాయర్‌కు ఆస్ట్రేలియా లోని విమానాశ్రయ అధికారులు ఇటీవల రూ.1.14 లక్షల జరిమానా విధించారు. నిషేధం ఉన్న వస్తువులను తీసుకెళ్తే అక్కడ జరిమానాలు మాత్రమే కాదు, ఒక్కోసారి జైలుశిక్షలు కూడా వేస్తారట.

ఈ నేపథ్యంలో మల్లెపూలు తీసుకెళ్తే జరిమానా దేనికి..? అక్కడ మల్లెపూలపై నిషేధం ఎందుకు..? ఇంకా ఏయే వస్తువులపై నిషేధం ఉంది..? అనే అంశాలు చర్చనీయాంశమయ్యాయి.

### వీటిపై నిషేధం

ఆస్ట్రేలియాలో నిషేధం ఉన్న వస్తువులు, పదార్థాల విషయానికి వస్తే తాజా పువ్వులు, పండ్లు, కూరగాయలు.. ఎండిన పువ్వులు, పండ్లు, కూరగాయలపై నిషేధం ఉంది. మూలికలు, సుగంధ ద్రవ్యాలు, ముడి గింజలు, విత్తనాలపై కూడా అక్కడి సర్కారు నిషేధం విధించింది. పాల ఉత్పత్తులు, బర్ఫీ, రసమలై, రసగుల్లా, దూద్‌పేడ, గులాబ్ జామున్, మైసూర్ పాక్ లాంటి స్వీట్లపై కూడా నిషేధం ఉన్నది. బియ్యం, టీ, తేనె, ఇంట్లో తయారుచేసిన ఆహారం, పెంపుడు జంతువుల ఆహారం, పక్షులు జంతువుల ఈకలు, ఎముకలు కూడా అక్కడ నిషేధం. అదేవిధంగా చర్మంతో చేసిన జాకెట్లు, బ్యాగులు, దుప్పట్లతోపాటు మూలికలను కూడా ఆస్ట్రేలియాలో అనుమతించరు.

నిబంధనలు ఉల్లంఘిస్తే..

నిషేధ వస్తువుల విషయంలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఆస్ట్రేలియా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు. విదేశీ ప్రయాణికులు నిషేధిత వస్తువులను తీసుకువస్తే వాటిని స్వాధీనం చేసుకున్న వెంటనే ధ్వంసం చేసి, తెచ్చిన ప్రయాణికులకు జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తారు. ఒకవేళ అవి తీవ్రమైన ఉల్లంఘనలైతే ప్రయాణికుల వీసాలను సైతం రద్దుచేసే అవకాశం ఉంటుంది. అయితే ఆస్ట్రేలియాకు వెళ్లే ప్రయాణికులు తాము తీసుకువెళ్తున్న ఆహార పదార్థాలు, వస్తువులకు సంబంధించిన వివరాలను ముందుగానే తెలియజేయాల్సి ఉంటుంది. అవి నిషేధిత జాబితాలో ఉంటే విమానాశ్రయం అధికారులు సీజ్ చేస్తారు. కానీ ఎలాంటి జరిమానా విధించరు. అలా కాకుండా దొంగచాటుగానో, తెలియకనో నిషేధిత వస్తువులను తీసుకెళ్తే మాత్రం తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదు.

### నిషేధం ఎందుకు..?

ఆస్ట్రేలియా సర్కారు కొన్ని రకాల వస్తువులు, ఆహార పదార్థాలపై నిషేధం విధించడం వెనుక ఒక కారణం ఉంది. వాటి వల్ల పర్యావరణానికి హాని కలుగుతుండటం, ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉండటం లాంటి కారణాల నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇలాంటి నిబంధనలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈవిధంగా ఆస్ట్రేలియా పాలకులు పర్యావరణ పరిరక్షణకు, ప్రజల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.







సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి చిక్కడ పల్లి సెంట్రల్ లైబ్రరీ వరకు "మరో గ్రంథాలయ ఉద్యమం" ర్యాలీలో పాల్గొన్న కవులు, కవయిత్రులు, రచయితలు.

# ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా మానసిక రోగులు ఉన్నారా !

## (డబ్ల్యూహెచ్ఓ విడుదల చేసిన తాజా "వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే"నివేదిక ఆధారంగా)

ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కన్న ఎక్కువగా, అనగా దాదాపు 12 శాతం ప్రజలు మానసిక ఆరోగ్య (మెంటల్ హెల్త్ డిసార్డర్స్) రుగ్మతలతో సతమతం అవుతున్నారని , దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతూ, పేదరికం పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ, డబ్ల్యూహెచ్ఓ తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. "ప్రపంచ ప్రస్తుత మానసిక ఆరోగ్యం (వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే)" అనే నివేదికతో పాటు "మానసిక ఆరోగ్య అట్లాస్ 2024(మెంటల్ హెల్త్ అట్లాస్ 2024)" అనే పేరుతో తాజాగా విడుదలైన నివేదికల రూపంలో పలు గంభీరమైన మానసిక ప్రజారోగ్య అంశాలు బయట పడ్డాయి. మానసిక అనారోగ్యాలకు ప్రధాన కారణాలుగా ఆందోళన (ఆంగ్జైటీ), నిరాశ (డిప్రెషన్) విష వలయంలో చిక్కిన అభాగ్యులు, ముఖ్యంగా యువత, మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని నివేదిక బహిర్గతం చేయడం కొంత కలవరానికి కారణం అవుతున్నది.

### ప్రమాదకరంగా మారుతున్న మానసిక రుగ్మతలు:

నేడు అనేక ప్రపంచ దేశాలు మానసిక అనారోగ్యాలకు సరైన సమాధానంగా పలు పథకాలు, పాలసీలు, నిధుల కేటాయింపు చేయడం కొనసాగుతున్నాయి. అన్ని వయస్సుల ప్రజలు, ఆదాయ వర్గాలు, అన్ని దేశాలు, స్త్రీ పురుషులు కూడా మానసిక ఆరోగ్య రుగ్మతల వలలో చిక్కడం గమనించారు. రెండవ అతి పెద్ద దీర్ఘకాలిక ప్రజారోగ్య సమస్యగా మానసిక అనారోగ్య రుగ్మతలు అవతరించడం వల్ల మానవాళి శ్రేయస్సుకు భంగం కలగడం గమనించారు. నేటి డిజిటల్ యుగపు జనాభాకు మానసిక ఆరోగ్య సవాళు రోజు రోజుకు పెరగడంతో సత్వరమే ప్రజారోగ్య పరిరక్షణకు పెట్టుబడులు పెంచడం వల్ల కుటుంబ పౌర సమాజ ఆరోగ్యం కుదుట పడుతుందని నివేదిక అంచనా వేస్తున్నది. మానసిక ఆరోగ్యంపై పెట్టుబడి అంటే ప్రజారోగ్యంపై పెట్టుబడి అని భావించాలని ఐరాస నివేదిక సారాంశంగా తెలుపుతున్నది. మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి కనీస మౌళిక హక్కు అని తెలుసుకోవాలి.

### మానసిక రుగ్మతలు ముదిరితే ఆత్మహత్యలే:

మానసిక రుగ్మతలకు చికిత్స అందించని యెడల అవి ముదిరిపోయి చివరకు ఆత్మహత్యలు కూడా పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. 2021లో ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో 7.27 లక్షలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ సమస్య యువతలో మరింత అధికంగా ఉన్నట్లు గమనించారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 అంచనాల ప్రకారం 2030 నాటికి కనీసం 33 శాతం వరకు ఆత్మహత్యలు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం పరిణామాల అధ్యయనం ప్రకారం 12 శాతం వరకు మాత్రమే కట్టడి చేయగలిగే స్థాయికి చేరవచ్చని నివేదిక పేర్కొనడం అన్ని దేశాలకు ఒక తీవ్రమైన హెచ్చరికను చేసినట్లు అవుతున్నది. మానసిక రుగ్మతల్లో ఆందోళన, నిరాశ లాంటివని ప్రధానంగా మానవాళినా పట్టి పీడిస్తున్నాయని గమనించారు. మానసిక అనారోగ్యాల వల్ల పరోక్షంగా కుటుంబాలపై ఆర్థిక భారం పడడం, ఆ వ్యక్తులు తమ వృత్తిపరమైన పనులను చేసుకోకపోవడంతో ఆయా కుటుంబాల్లో పేదరికం పెరగడం జరుగుతోంది.

### మానసిక ఆరోగ్య కేంద్రాల పట్ల అపోహలు:

మానసిక రుగ్మతల చికిత్స, నివారణలకు సత్వరమే సుస్థిర పెట్టుబడులు పెట్టడం, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం, అనేక సంస్థలు కలిసి సమన్వయంతో పని చేయడం, మానసిక రుగ్మతల పట్ల అపోహలు తొలగించడం, వీటికి కారణమైన మూలాలను వెతికి పట్టుకోవడం నిరంతరం జరగాలని నివేదిక సూచిస్తున్నది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వాలు కేటాయిస్తున్న మొత్తం ప్రజారోగ్య నిధుల్లో కేవలం 2 శాతం మాత్రమే మానసిక రుగ్మతల కట్టడికి వినియోగిస్తున్నట్లు గమనించారు. అమెరికా ఒక్కొక్కరిపై 65 డాలర్లు మానసిక రుగ్మతల కట్టడికి కేటాయిస్తే, అత్యల్ప ఆదాయ దేశాలు కేవలం సగటుల తలసరి 0.04 డాలర్లు మాత్రమే కేటాయించడం సమస్య గంభీరతను స్పష్టం చేస్తున్నది. మానసిక వైద్యులను సంప్రదించడానికి మఆనసిక రోగులు ముందుకు రాకపోవడం పెద్ద సమస్యగా కనిపిస్తున్నది. అల్పాదాయ దేశాల్లో కేవలం 10 శాతం మానసిక రోగులు చికిత్సలు పొందగలుగుతున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లో 50 శాతం మానసిక రోగులు చికిత్సలకు చొరవ చూపుతున్నట్లు గమనించారు. మానసిక ఆరోగ్య పరిరక్షణకు చిన్న పిల్లలు, పాఠశాలలు, కళాశాలల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పవలసిన అవసరాన్ని గుర్తించాలని నివేదిక వివరిస్తున్నది. కొన్ని దేశాల్లో 2020లో 39 శాతం మాత్రమే మానసిక ఆరోగ్య కేంద్రాలు పని చేయగా, నేడు అవి 80 శాతం వరకు పెరగడం కొంత ఊరటను కలిగిస్తున్నది.

నేటి డిజిటల్ స్మార్ట్ సమాజంలో మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెట్టుబడులను భారీగా పెంచడం, అన్ని స్థాయిల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడం, చట్టబద్ధంగా మానసిక రోగులకు కనీస హక్కులు కల్పించడం, సుస్థిర నిధుల కేటాయింపు, పౌర సమాజ–ఆధార మానసిక ఆరోగ్య కేంద్రాల విస్తరణ, వ్యక్తి–ఆధార మానసిక ఆరోగ్య భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని డబ్ల్యూహెచ్ఓ సూచిస్తున్నది. ఈ హెచ్చరికలను పెడచెవిన పెడితే మానసిక ఆరోగ్య రుగ్మతలు విపత్తు వలె మారి పౌర సమాజం, కుటుంబాలు అనారోగ్య అయోమయంలో మునిగి జీవితాలు ఆత్మహత్యల వరకు చేరవచ్చని తెలుసుకుందాం. ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రదర్శించిన భారతదేశం, ఫెయిర్ అండ్ సెక్యూర్ ఈ-కామర్స్ ఫ్రేమ్‌వర్క్‌లపై ఎస్‌సిఓ సహకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:, 2025న వ్లాడివోస్టాక్‌లో జరిగిన ఎస్‌సిఓ వాణిజ్య మంత్రుల సమావేశంలో భాగస్వామ్య శ్రేయస్సు కోసం షాంఘై సహకార సంస్థ సమిష్టి బలాలను ఉపయోగించుకునే అవకాశాన్ని భారతదేశం నొక్కి చెప్పింది మరియు ఎగుమతి వైవిధ్యీకరణ, ఆధారపడటాన్ని తగ్గించడం మరియు స్థితిస్థాపక సరఫరా గొలుసులను నిర్మించడం యొక్క అవసరాన్ని హైలైట్ చేసింది. ప్రపంచ జనాభాలో 42% మరియు ప్రపంచ వాణిజ్యంలో 17.2% వాటా కలిగి ఉండటంతో, వాణిజ్య ప్రవాహాలను మెరుగుపరచడానికి, దుర్బలత్వాలను పరిష్కరించడానికి మరియు ఈ ప్రాంతం అంతటా సమ్మిళిత వృద్ధికి మద్దతు ఇవ్వడానికి సమన్వయ చర్య యొక్క ప్రాముఖ్యతను భారతదేశం నొక్కి చెప్పింది.

కేంద్ర వాణిజ్య & పరిశ్రమల మంత్రికి ప్రాతినిధ్యం వహిస్తున్న వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి శ్రీ అమితాబ్ కుమార్, చిూతో బహిరంగ, న్యాయమైన, సమ్మిళిత మరియు వివక్షత లేని బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థ యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆహార భద్రతా ప్రయోజనాల కోసం పబ్లిక్ స్టాక్‌హోల్డింగ్ పై శాశ్వత పరిష్కారం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సమర్థవంతమైన స్పెషల్ & డిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్ మరియు పూర్తిగా పనిచేసే రెండు–స్థాయి డబ్ల్యుటిఓ వివాద పరిష్కార వ్యవస్థ పునరుద్ధరణ వంటి అభివృద్ధి–కేంద్రీకృత ఎజెండా యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. ఆర్థిక వృద్ధిని బలోపేతం చేయడానికి మరియు ప్రపంచ విలువ గొలుసులలో ఎంఎస్‌ఎంఇల ఎక్కువ భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడానికి జాతీయ చట్టాలు మరియు పారదర్శకతకు అనుగుణంగా సేవల వాణిజ్యం మరియు నైపుణ్యం కలిగిన నిపుణుల తాత్కాలిక కదలిక పాత్రను కూడా ఆయన నొక్కి చెప్పారు.

జాతీయ సార్వభౌమాధికారం మరియు ప్రాదేశిక సమగ్రత సూత్రాలను సమర్థిస్తూనే, భౌగోళిక వ్యాప్తి, పరస్పరం పనిచేయగల లాజిస్టిక్స్, ఊహించదగిన మార్కెట్ యాక్సెస్ మరియు మెరుగైన కనెక్టివిటీ ద్వారా సరఫరా మరియు ఉత్పత్తి గొలుసులను వైవిధ్యపరచడం మరియు రిస్క్ తగ్గించడం యొక్క ప్రాముఖ్యతను భారతదేశం నొక్కి చెప్పింది. మెరుగైన మార్కెట్ యాక్సెస్, ప్రమాణాలపై సహకారం మరియు క్రమబద్ధీకరించబడిన వాణిజ్య సులభతరం ద్వారా నిరంతర వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించాలని ఇది పేర్కొంది. ఎగుమతి సంబంధిత చర్యలను దుర్వినియోగం చేయకూడదని, కృత్రిమ కొరతను సృష్టించడానికి, మార్కెట్లను వక్రీకరించడానికి లేదా సరఫరా గొలుసులను అంతరాయం కలిగించకూడదని భారతదేశం హెచ్చరించింది మరియు అంతర్జాతీయ వాణిజ్యంలో నమ్మకాన్ని కొనసాగించడానికి వాటి క్రమాంకనం చేయబడిన మరియు పారదర్శక ఉపయోగం అవసరమని నొక్కి చెప్పింది.

డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై, భారతదేశం న్యాయమైన, పారదర్శకమైన మరియు ఊహించదగిన నియంత్రణ చట్రాలు, ఉత్తమ పద్ధతులపై స్వచ్ఛంద సహకారం మరియు సురక్షితమైన, ఆవిష్కరణ–నేతృత్వంలోని డిజిటలైజేషన్ కోసం సామర్థ్య నిర్మాణంపై దృష్టి సారించిన ఫ్రేమ్‌వర్క్‌లను ప్రతిపాదించింది. రియల్–టైమ్ చెల్లింపుల కోసం గుర్తింపు మరియు సమ్మతి నిర్వహణ కోసం ఇండియా స్టాక్ మరియు అన్‌బండిల్డ్ డిజిటల్ వాణిజ్యం కోసం ాఔఆఅ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లో భారతదేశం తన విజయాలను కూడా ప్రదర్శిం చింది. ఖర్చులను తగ్గించడానికి, మార్కెట్‌లకు ప్రాప్యతను విస్తరించడానికి మరియు విశ్వసనీయ భాగస్వాముల మధ్య పైలట్ ప్రాజెక్టుల ద్వారా సహా రియల్–టైమ్ సెటిల్‌మెంట్‌లను ప్రారంభించడానికి ఈ చొరవలను తక్కువ–ధర, ప్రమాణాల ఆధారిత మరియు ప్రతిరూప నమూనాలుగా ప్రదర్శించారు. స్థిరమైన అభివృద్ధిపై, భారతదేశం ఈక్విటీ మరియు సాధారణ కానీ విభిన్నమైన బాధ్యతలు మరియు సంబంధిత సామర్థ్యాల సూత్రాన్ని నొక్కి చెప్పింది. ఇది మిషన్ లైఫ్ (పర్యావరణానికి జీవనశైలి) చొరవను హైలైట్ చేసింది మరియు వాతావరణ చర్యకు ఆర్థిక మరియు సరసమైన సాంకేతిక ప్రవాహాల ద్వారా మద్దతు ఇవ్వాలని నొక్కి చెప్పింది. వాణిజ్య– సంబంధిత వాతావరణ చర్యలు ఏకపక్ష లేదా అన్యాయమైన వివక్షకు దారితీయ కూడదని కూడా భారతదేశం హెచ్చరించింది.

# ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు అధ్యక్షుడు మాక్రాన్‌ను స్వాగతించేందుకు ఎదురు చూస్తున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:ఫ్రెంచ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు టెలిఫోన్ ద్వారా సంభాషించారు.

అంతరిక్షం సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సానుకూల పరిణామాలను ఇరువురు నేతలు సమీక్షించి.. స్వాగతించారు. హ్పొరైజన్ 2047 రోడ్‌మ్యాప్, ఇండో–పసిఫిక్ రోడ్‌మ్యాప్, రక్షణరంగ పరిశ్రమల రోడ్‌మ్యాప్‌లకు అనుగుణంగా ఇరుదేశాల నేతలు భారత్–ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం పట్ల నిబద్ధతను పునరుద్ఘాటించారు.

ఉక్రెయిన్ సంక్షోభం ముగింపు దిశగా ఇటీవలి ప్రయత్నాలపై ఇరువురు నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు, సాధ్యమైనంత త్వరగా శాంతి–సుస్థిరతలను పునరుద్ధరించేందుకు భారత్ నిరంతర మద్దతు కొనసాగుతుందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. 2026 ఫిబ్రవరిలో భారత్ నిర్వహించనున్న ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు ఆహ్వానాన్ని అంగీకరించిన అధ్యక్షుడు మాక్రాన్‌కు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షుడు మాక్రాన్‌ను స్వాగతించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచ శాంతి, సుస్థిరతలను ప్రోత్సహించడం కోసం సంప్రదింపులను కొనసాగించడానికీ, కలిసి పనిచేయడానికీ ఇరువురు నేతలూ అంగీకారం తెలిపారు.

# మంత్రి శ్రీధర్‌బాబుకు చెప్పిన సీసీఐ యాజమాన్యం



ఆదిలాబాద్, సెప్టెంబర్ 8: ఖాయిలా పడిన సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పరిశ్రమ పునఃప్రారంభించడానికి రూ. 2వేల కోట్లు అవసరం ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు సీసీఐ సీఎండీ సంజయ్ బంగా తెలిపారు. ఈ రోజు హైదరాబాద్ లోని తెలంగాణ సచివాలయంలో ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం అంశంపై సీసీఐ సీఎండీ సంజయ్ బంగా, చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చర్చలు జరిపారు. ఈ పరిశ్రమను పునరుద్ధరించి కార్మికులకు ఉపాధి చూపాలని సీఎం రేవంత్ రెడ్డి తానూ పలు సందర్భాల్లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి కుమారస్వామిని కలిసి కోరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

నేటి పరిస్థితుల్లో ప్లాంటును ఆధునిక యంత్రాలతో పునరుద్ధరించడానికి రూ. 2 వేల కోట్లు అవసరమని సిఎండి సంజయ్ భంగా తెలిపారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమయ్యే ముడిసరుకు అందుబాటులో ఉందని, ప్లాంటు తెరిస్తే మూడు వేల మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి శ్రీధర్ బాబుకు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఈ భారీ పరిశ్రమను తెరిపించడానికి పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం సాయం చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి కూడా పలు సందర్భాల్లో కేంద్రాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రం ప్రతిపాదిస్తున్నట్టుగా ప్లాంటు ప్రైవేటీకరణను (డిస్ ఇన్వెస్ట్ మెంట్) ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీసీఐ కోరుతోందని, త్వరలోనే తమ అభిప్రాయాలతో లేఖ అందజేస్తామని మంత్రి వెల్లడించారు.

ఆదిలాబాద్ జిల్లాలో రెండు వేల ఎకరాల్లో నాణ్యతతో కూడిన సున్నపురాయి గనులు ఉన్నందున ప్లాంటు పునరుద్ధరణ కేంద్రం తలుచుకుంటే కష్టమేమీ కాదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఆదిలాబాద్ సీసీఐ పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐసి ఎండీ శశాంక, తాండూరు సీసీఐ ప్లాంట్ జిఎం శరద్ కుమార్, సీసీఐ రీజినల్ మేనేజర్ ఉమేశ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి కూడా సమావేశానికి హాజరై తమ సూచనలను వివరించారు.

# ఎలక్ట్రికల్ అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్, సెప్టెంబర్ 8: అత్యవసర సమయంలో విద్యుత్ సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ కేటాయించిన ఎలక్ట్రికల్ అంబులెన్స్‌ను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాహనం 'కీ' ని ఏడీఈకి ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు విద్యుత్ పరంగా సత్వర సేవలు అందించేందుకు ఎమర్జెన్సీ వాహనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సిబ్బంది వెంటనే స్పందించేలా ఈ వాహనం ఉపయోగపడుతుందని అన్నారు.

ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖలో ఆధునిక సదుపాయాలు కల్పిస్తుందని చెనప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఈ సౌకర్యాన్నిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, త్వరితగతిన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటి ఏడిఈ జగన్మోహన్ చారి, ఏఈ రామకృష్ణ, బి కె ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ,మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మాజీ జెడ్పీటీసీ జి. లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బి.గణేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్ కుమార్, చెన్నయ్య గౌడ్ , విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 13మండలాలకు రేపటి నుంచి నీటి సరఫరా బంద్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 8: గోదావరి (డ్రింకింగ్ వాటర్ సప్లయ్ ఫేజ్–1లోని సాంకేతిక మరమ్మతులు కారణంగా 13 మండలాలకు రేపటి నుంచి రెండు రోజులు నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు మిషన్ భగీరథ భువనగిరి డివిజన్ కార్యనిర్వహణ ఇంజనీరు కరుణాకరణ్ తెలిపారు. కొండపాక పంపింగ్ స్టేషన్ వద్ద ఉన్న 3000 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయినుకు 900 ఎంఎం డయా వాల్వులు అమర్చనుండగా రేపు ఉదయం ఆరు గంటల నుంచి 11న ఉదయం ఆరు గంటల వరకు పనులు కొనసాగుతాయని, మరమ్మతు లు కారణంగా తాగు నీటిని రెండు రోజుల పాటు బంద్ చేస్తున్నట్లు తెలిపారు.

నీటి సరఫరా నిలిపివేస్తున్నమండలాలు..

భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి, బీబీనగర్ , వలిగొండ, రామన్నపేట (8 గ్రామాలు), పోచంపల్లి (16 గ్రామాలు మున్సిపా లిటీ కింద కొత్తగా చేరిన 9గ్రామా లు) ఆలేరు నియోజకవర్గంలోని, రాజాపేట, ఆత్మకూరు, యాదగి రిగుట్ట , ఆలేరు, గుండాల, తుర్కపల్లి, మోట కొండూరు, బొమ్మలరామారం మండలాలు.

# దర్శనానికి తిరుమల కొండెక్కుతున్న మల్లారెడ్డి



తిరుపతి, సెప్టెంబర్ 8: మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రేపు జన్మదినం సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి ఈరోజు బయలు దేరారు. రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు ఘన స్వాగతం లభించింది.

అనంతరం అలిపిరి మొదటి మెట్టు వద్ద శ్రీవారికి పూజలు చేసిన నడక దారిన కొండ ఎక్కడం ప్రారంభించారు. ఆయనతోపాటు మల్లారెడ్డి అభిమానులు కూడా పాల్గొన్నారు. సుమారు 71 ఏళ్ల వయసులో కూడా ఎంతో ఉత్సహంగా శ్రీవారి దర్శనానికి నడకదారిలో వెళ్లడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# డోన్ బీసీ హాస్టల్ విద్యార్థి మృతి

నంద్యాల, సెప్టెంబర్ 8: నంద్యాల జిల్లా డోన్ పట్టణం శ్రీరామ నగర్ బీసీ హాస్టల్ విద్యార్థి శ్యామ్ సుందర్ ఉరివేసుకుని మృతి చెందాడు. అయితే ఆ విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు అనుమానం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు శ్యామ్ సుందర్ (15) డోన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు.

అనంతపురం జిల్లా యాడికి పట్టణానికి చెందిన శ్యాంసుందర్ మిలాడి ఉన్ నబి పండుగ సందర్భంగా ఇంటికి వెళ్లాడు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు హాస్టల్ కు తిరిగి వచ్చాడు.

రాత్రి భోజనం చేసి పడుకున్న విద్యార్థి ఈ రోజు ఉదయం 5:30 గంటలకు బాత్రూంలో టెలిఫోన్ వైరుతో ఉరి వేసుకొని మృతిచెందినట్లు గుర్తించిన విద్యార్థులు వార్డెన్ మేరికి తెలిపారు.

వార్డెన్ సమాచారం మేరకు డోన్ పట్టణ సీ.ఐ ఇంతియాజ్ సంఘటన స్థలానికి వచ్చి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. సంఘటన జరిగిన స్థలాన్ని డోన్ ఆర్డీఓ నరసింహులు , జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి జగ్గయ్య, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి ఓబులేసులు మృతదేహాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై హాస్టల్ వార్డెన్ మేరీ తో పాటు విద్యార్థులను కూడా పోలీసులు విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు. తమ కుమారుడు ఇంటికి వచ్చి సంతోషంగా ఉన్నాడని, కానీ ఇక్కడ ఏం జరిగిందో అర్థం కావటం లేదని తల్లిదండ్రులు వాపోయారు. తమ కుమారుడును ఎవరో చంపి ఉరి వేశారని ఆరోపించారు. ఈ విషయంపై విద్యార్థి సంఘాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# గోదావరిలో నాటు పడవ బోల్తా

ఆదిలాబాద్, సెప్టెంబర్ 8: మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం సుందర సాల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఈ రోజు గోదావరి నదిలో నాటు పడవలో మహారాష్ట్రకు వెళ్తుండగా అన్నారం వద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు గల్లంతయ్యారు. ఈ పడవల ప్రయాణిస్తున్న మరో వ్యక్తి కిష్ట స్వామి ఈత కొడుతూ ప్రాణాలతో ఒడ్డుకు చేరుకున్నాడు.

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరోంచ కు చెందిన ఇద్దరు మత్స్యకారులు చెన్నూరు మండలం పొక్కురు గ్రామంలో సంపత్ అనే వ్యక్తి వద్ద నాటు పడవ కొనుగోలు చేసి గోదావరి నది గుండా తమ సొంత గ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అన్నారం బ్రిడ్జి వద్ద వరద గేట్లు దాటుతున్న క్రమంలోని నదీ ప్రవాహ తాకిడికి తాళలేక బోటు తలకిందులైంది. గడ్డం వెంకటేష్ అనే వ్యక్తి వరదలు కొట్టుకుపోగా ఇప్పటి వరకు ఆచూకీ తెలియ రాలేదు. గల్లంతైన గడ్డం వెంకటేష్ కోసం జాలర్లు గాలిస్తున్నారు.

# బాలికలపై అత్యాచారాలు

అమరావతి, సెప్టెంబర్ 8:ఆంధ్ర రాష్ట్రంలో బాలికలపై అత్యాచారాలు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి. విశాఖపట్నం నగర పరిధిలోని సీతమ్మధారలో మూగబాలికపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే చంపేస్తామని నిందితులు బెదిరించారు. వారి చెర నుంచి తప్పించుకున్న బాలిక ఇంటికి చేరుకుని తల్లిదండ్రులకు జరిగిన సంఘటన గురించి వివరించింది.

బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు ఎస్పీ శంఖబ్రత బాగ్చీ నిందితుల కోసం గాలించి.. ఇద్దరినీ అరెస్ట్ చేశారు. వారిపై పోక్సో కేసు నమోదు చేస్తునట్లు ఆయన తెలిపారు.

# నేత్రదానానికి ఆర్టీసీ తోడ్పాటు.. సరోజినిదేవి కంటి ఆస్పత్రితో ఒప్పందం




హైదరాబాద్, సెప్టెంబర్ 8:సామాజిక బాధ్యతలో భాగంగా నేత్రదానానికి టీజీఎస్ఆర్టీసీ తోడ్పాటు అందిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన నేత్రాలను ఉచితంగా తమ బస్సుల్లో హైదరాబాద్‌కు తరలించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే 'నెట్‌వర్క్ టు సైట్' పేరుతో సరోజిని దేవి కంటి ఆస్పత్రితో టీజీఎస్ఆర్టీసీ ఒక ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్ మెహిదిపట్నంలోని సరోజిని దేవి కంటి ఆస్పత్రి ప్రాంగణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు.

ఈ ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నేత్రదాతల నుంచి సేకరించిన కార్నియాలను ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా హైదరాబాద్‌కు పంపిస్తారు. సేకరించిన కార్నియాలను ఐస్ బాక్స్‌లో భద్రపరిచి ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందజేస్తారు. వాటిని తమ బస్సుల్లో హైదరాబాద్‌కు ఆర్టీసీ డ్రైవర్లు తీసుకువస్తారు. బస్సులు హైదరాబాద్ చేరుకోగానే సరోజిని కంటి ఆసుపత్రి సిబ్బంది వచ్చి వాటిని తీసుకుని ఐ బ్యాంక్‌లలో భద్రపరుస్తారు.

టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. పవిత్రమైన ఈ దాతృత్వ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అన్నారు. 'నెట్‌వర్క్ టు సైట్' పై ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వ్యక్తి మృతిచెందిన తర్వాత అత్యంత విలువైన అవయవాలను వృథా చేయడం కంటే అంధత్వంతో లోకాన్ని చూడలేని వారికి చూపునీయడం గొప్ప కార్యమని అన్నారు. భారతదేశంలో ప్రతి ఏటా 3 లక్షలకు పైగా మంది నేత్రాల కోసం ఎదురుచూస్తుంటే.. కేవలం 18 వేల మార్పిడిలు మాత్రమే జరుగుతున్నాయని చెప్పారు. మరణానంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

సరోజిని దేవి కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని మాట్లాడుతూ.. కార్నియాలను బస్సుల్లో ఉచితంగా తరలించేందుకు ముందుకు వచ్చిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా కార్నియాలను సరోజిని కంటి ఆస్పత్రికి తీసుకువచ్చి అవసరమైన వారికి మార్పిడి చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ నేత్రదాన ప్రతిజ్ఞ చేశారు. నేత్రదాన ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేసి సరోజిని దేవి కంటి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదినికి అందజేశారు.

అంతకుముందు నేత్రదానంలో కీలకపాత్ర పోషిస్తోన్న జీవన్‌దాన్ కోఆర్డినేటర్లు రియాజుద్దీన్, విశ్వరలింగం, అరుణ, శ్రీలతలను సన్మానించారు. ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లకు కార్నియాలను తరలించే ఐస్ బాక్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు, ఎన్‌వీసీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కళావతి, ప్రభుత్వ ఆస్పత్రి సిద్దిపేట సూపరింటెండెంట్ డాక్టర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నల్గొండ, సెప్టెంబర్ 8: గట్టుప్పల్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షణీయమని ఎంఈఓ అమృతాదేవి అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని 9 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. ఇలాగే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'సొసైటీ వద్దే యూరియా టోకెన్లు ఇవ్వాలి'

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 08 : వానాకాలం సీజన్‌లో వరి సాగు చేస్తున్న రైతన్నలకు ఎరువుల కోసం అగచాట్లు తప్పడం లేదు. గంటల తరబడి లైన్లలో వేచిఉన్నా యురియా దొరుకుతుందన్న నమ్మకమూ లేదు. సోమవారం యూరియా బస్తాలు ఇస్తున్నారు అని సమాచారం అందడంతో తెల్లవారుజాము నుంచే పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని చిదేళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద వందలాది మంది రైతులు పడిగాపులు కాశారు. వ్యవసాయ అధికారులు సొసైటీ వద్ద టోకెన్లు ఇస్తే తమకు ఇంత ఇబ్బంది ఉండేది కాదని, రైతులకు అవసరమయ్యే యూరియా కూడా ఇవ్వడం లేదని, ఒకరికి ఒక బస్తా యూరియాను అందించడంతో ఎలా వ్యవసాయం చేసుకోవాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

**నానో యూరియా వాడాలి : ఏఓ అనిల్ నాయక్**

రైతులు మోతాదుకు మించి యూరియా వాడుతున్నారు. ఈ పద్ధతిని నియంత్రించడానికి యూరియా బస్తాల పంపిణీ కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. రైతులు సంప్రదాయబద్ధంగా యూరియా వాడకం తగ్గించి, నానో యూరియా ఎకరాకు 500 మి.లీ. వాడితే మంచి ఫలితాలు ఇవ్వడమే కాకుండా రైతులకు పెట్టుబడి భారం కూడా తగ్గుతుంది.

# హైదరాబాద్‌కు 24 గంటలు తాగునీరు అందించే బాధ్యత మాది: కేటీఆర్




హైదరాబాద్, సెప్టెంబర్ 8: హైదరాబాద్ నగరం మొత్తానికి 24 గంటలు తాగునీటిని అందించే బాధ్యత మాది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 50 కిలోమీటర్ల మేర రింగ్ మెయిన్ నిర్మాణం చేశామని పేర్కొన్నారు. రాబోయేది మన కేసీఆర్ ప్రభుత్వమే అని.. మిగతా రింగ్ మెయిన్ కూడా మేమే పూర్తి చేస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ రింగ్ మెయిన్ ద్వారా గోదావరి, కృష్ణా నీళ్లు తీసుకొచ్చి హైదరాబాద్ మొత్తానికి మరో 500 ఏళ్లయినా నీటి కొరత లేకుండా చేస్తామని స్పష్టం చేశారు.

సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిన ఘటనకు కారణమైన కాంట్రాక్ట్ కంపెనీని బ్లాక్ లిస్ట్ చేయాలని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ రిపోర్ట్ ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అదే కంపెనీ నిర్మిస్తున్న ఎన్ హెచ్ 66 రహదారిలో స్లోప్ ప్రొటెక్షన్ వాల్ కూలడంతో నేషనల్ హైవే అథారిటీ ఆ కంపెనీని బ్లాక్ లిస్ట్ చేసిందని పేర్కొన్నారు. ఈ రెండు ప్రమాదాలకు కారణమైన కాంట్రాక్ట్ కంపెనీకి 7000 కోట్ల రూపాయల పనులు ఇవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు.

సొంత నియోజకవర్గం కొడంగల్‌లో 4 వేల కోట్లతో నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను కూడా మంత్రి పొంగులేటి కంపెనీతో పాటు అదే ఏజెన్సీకి ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసిన కాంట్రాక్ట్ కంపెనీ, ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న మున్సిపల్ శాఖలో భాగమైన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ బ్లాక్ చేసిన కంపెనీని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు బ్లాక్ లిస్టు చేయడం లేదు. ఇది క్రిమినల్ కుట్ర కాదా? అని నిలదీశారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వేల కోట్ల రూపాయలను దోచుకొని ఢిల్లీకి మూటలు పంపి, వాటాలు పంచి తన సీఎం కుర్చీని కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ఇదంతా చేస్తున్నాడని ఆరోపించారు. ఒకేసారి 1,50,000 కోట్లను దోచుకోకుండా విడతల వారీగా దోచుకుంటున్నారని మండిపడ్డారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ కంపెనీలకు మూసీ సుందరీకరణ ప్రాజెక్టును అప్పగించాలని రేవంత్ రెడ్డి ఆత్రంగా ఉన్నాడని కేటీఆర్ అన్నారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వడానికి, మహిళలకు నెలకు 2500 ఇవ్వడానికి, యువతకు స్కూటీలు ఇవ్వడానికి, ముసలి వాళ్లకు 4000 పెన్షన్ ఇవ్వడానికి మాత్రం రేవంత్ రెడ్డి ఆత్రం చూపించడం లేదని విమర్శించారు. అక్కడైతే కమిషన్లు రావని భావిస్తున్నారా అని ఎద్దేవా చేశారు. 16 వేల కోట్ల రూపాయలతో అయిపోయే మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంచనాలను లక్షా యాభై వేల కోట్లకు పెంచి లూటీ చేయాలని చూస్తున్నారని అన్నారు.

ఇంకో 500 సంవత్సరాల పాటు హైదరాబాద్‌కుకి తాగునీటి కొరత రాకుండా చూసే బాధ్యత కేసీఆర్‌ది.. బీఆర్ఎస్ ది అని స్పష్టం చేశారు. ఇందుకోసం బీఆర్ఎస్ హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 50 కిలోమీటర్ల మేర రింగ్ మెయిన్‌ను నిర్మించామని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. మేం అధికారంలోకి వచ్చాక 24 గంటలు హైదరాబాద్‌లో నల్లా నీళ్లు వచ్చేలా చూస్తామని అన్నారు. ఈ ముఖ్యమంత్రికి అది చేతకాదని విమర్శించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఉచిత తాగు నీటి పథకాన్ని కూడా కాంగ్రెస్ రద్దు చేస్తుందని అన్నారు.

# మల్లన్న సాగర్ మూసీ నదుల అనుసంధానానికి శంకుస్థాపన చేస్తుండు : కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 8:కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఇవాళ అదే కాళేశ్వరం ప్రాజెక్టు ఆధారంగా నిర్మించిన మల్లన్న సాగర్, మూసీ నదుల అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను సస్యశ్యామలం చేసిన బృహత్తర ప్రాజెక్టు కాళేశ్వరమన్నారు. ఎన్నికలకు మూడు నాలుగు ఏండ్ల ముందే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ భయంకరంగా విషం చిమ్మిందని మండిపడ్డారు. అడ్డమైన అబద్ధాలతో ప్రాజెక్టును బద్నాం చేసి ప్రజలకు లేనిపోని అనుమానాలను కలిగించిందని.. ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అవే విమర్శలు, ఆరోపణలు కొనసాగిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీ జేబు సంస్థలని విమర్శిస్తారని.. రూ.కోట్లు గంగలో కలిపి 22 నెలలు టైం పాస్ చేసి కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదన్నట్టుగా ఘోష్ కమిషన్‌తో ఏం సాధించలేకపోయారన్నారు.

రాహుల్ విమర్శించే సీబీఐతోనే..

రాహుల్ గాంధీ అనునిత్యం విమర్శించే సీబీఐతోని కాళేశ్వరం మీద విచారణ జరిపిస్తున్నారని మండిపడ్డారు.

మల్లన్న సాగర్ నుంచి నీళ్లను తీసుకొచ్చి మూసీకి పునర్ వైభవాన్ని తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనంతో పత్రికల్లో ప్రకటనలు ఇచ్చిందని.. సరిగ్గా వారం కింద కాళేశ్వరం మీద సీబీఐ విచారణకు ఆదేశించిన రేవంత్ రెడ్డి ఇవాళ అదే కాళేశ్వరం ప్రాజెక్టు ఆధారంగా నిర్మించిన మల్లన్న సాగర్, మూసీ నదుల అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, కూలేశ్వరం అని వాగిన నోటితోనే ఇవాళ అవే కాళేశ్వరం నీళ్లను హైదరాబాద్‌కు తీసుకొస్తా అని చెబుతున్నాడని.. మేం చెప్పినట్టుగానే కాళేశ్వరం తెలంగాణకు కల్పతరువు, కామధేనువు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ ఒప్పుకుందన్నారు. ఇవాళ మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళు తరలించే పథకానికి శంకుస్థాపన, మొన్న కొండపోచమ్మ సాగర్ నుంచి గంధమల్లకు నీళ్ల తీసుకువచ్చే పనులకు శంకుస్థాపన అని.. కానీ తెల్లారి లేస్తే కాళేశ్వరం మీద అవాకులు, చెవాకులు, శాపనార్థాలు. ఇంతకంటే సిగ్గుమాలిన ప్రభుత్వం ఈ దేశంలో లేదని విమర్శించారు.

గండిపేటకు తీసుకువస్తుంది కాళేశ్వరం నీళ్లా కాదా చెప్పాలి

కాళేశ్వరం ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకుంటూనే దాన్ని బద్నాం చేస్తున్న ముఖ్యమంత్రి వైఖరి తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే విధంగా ఉందని ధ్వజమెత్తారు కేటీఆర్.

గండిపేటకు తీసుకు వస్తున్నది కాళేశ్వరం నీళ్లా.. కాదా అన్న విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా చిత్రీకరించే ప్రయత్నం చేసినందుకు, దానిమీద కమిషన్ వేసి అట్టర్ ఫ్లాప్ అయినందుకు, మళ్లీ సీబీఐ విచారణ పేరుతో మోసం చేస్తున్నందుకు ముందుగా ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా ఏ ముఖ్యమంత్రి కూడా చిత్రీకరించడని.. కానీ, రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు తీస్తున్నాడని మండిపడ్డారు. కాళేశ్వరం అంటే ఒక బ్యారేజ్ కాదు ఒక రిజర్వాయర్ కాదు ఒక కాల్వ కాదని.. కాళేశ్వరం అంటే ఒక మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, అనంతగిరి రిజర్వాయర్, గంధ మల్ల, బస్వాపూర్ రిజర్వాయర్, మిడ్ మానేరు రాజరాజేశ్వర సాగర్, ఎస్సారెస్పీ పునరుజ్జీవ ప్రాజెక్టు అని చెప్పారు. మొత్తంగా కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు ,19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల సొరంగ మార్గం, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కాలువలు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, కాళేశ్వరం అంటే 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, సముద్ర మట్టం కంటే 530 మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తి పోయడమేనన్నారు.

# సమతుల పోషకాహారంతోనే కిడ్నీల ఆరోగ్యం : డాక్టర్ శ్రీకాంత్




హైదరాబాద్, సెప్టెంబర్ 8: సంపూర్ణ ఆరోగ్యానికి, ముఖ్యంగా మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం చాలా ముఖ్యమని వైద్య నిపుణులు సూచించారు.

ఎర్రమంజిల్‌లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ(ఏఐఎన్‌యూ) వైద్యశాలలో సోమవారం జాతీయ పోషకాహార వారోత్సవాలను వైభవంగా నిర్వహించారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల పోషకాహారం ముఖ్యమని ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ వైద్యులు చెప్పారు. మనం తినే ఆహారం నేరుగా కిడ్నీల పనితీరుపై ప్రభావం చూపుతుందని, దీర్ఘకాల కిడ్నీ వ్యాధి(సీకేడీ), అధిక రక్తపోటు, షుగర్ వంటివి ఉన్నవాళ్లు ఆహారం విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఏఐఎన్‌యూ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీకాంత్ గుండ్లపల్లి మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్యానికి కాపాడడంలో కిడ్నీలు చాలా కీలకమని, ఆహారంలో కొద్దిపాటి మార్పులతో అంటే ఉప్పు తగ్గించడం, తగినంత ప్రోటీన్లు తీసుకోవడం, తాజా ఆహారాన్ని తినడం ద్వారా కిడ్నీ వ్యాధి ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐఎన్‌యూ వైద్యశాల చీఫ్ క్లినికల్ డైటీషియన్ తులసి తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వానం




పేరూరు బాలసుబ్రమణ్యం కవితా సంపుటి
'ఉగ్గుపాలనుండే...'
ఆవిష్కరణ సభ
13 సెప్టెంబర్ 2025
శనివారం ఉదయం 09.30 గం॥లకు
వేదిక : వేమన విజ్ఞాన కేంద్రం, యశోదనగర్, తిరుపతి.
నిర్వహణ
యువశ్రీ మురళి | డా॥ నెమిలేటి కిట్టన్న | శ్రీ మల్లారపు నాగార్జున
అభ్యుదయ రచయితల సంఘం & వేమన విజ్ఞాన కేంద్రం
తిరుపతి జిల్లా శాఖ.


# ఫార్మాసిటీలో గ్యాస్ లీకై కార్మికుడికి గాయాలు.. చికిత్స పొందుతూ మృతి

అమరావతి, సెప్టెంబర్ 8: ఏపీలోని అనకాపల్లి పరవాడ ఫార్మాసిటీలో వరుస ప్రమాదాలు కొనసాగుతున్నాయి. తాజాగా డెక్కన్ రెమెడీస్ పరిశ్రమలో రియాక్టర్ వద్ద గ్యాస్ లీకై ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కార్మికుడు నాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడి గాజువాక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పరవాడ పోలీసులు వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు.

# బొల్లారంలో దారుణం.. యువకుడిని చంపి ఇంటి ముందు పడేసిపోయారు

సంగారెడ్డి, సెప్టెంబర్ 8: సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో దారుణం చోటు చేసుకున్నది. ఓ యువకుడిని హత్యచేసిన దుండగులు.. మృతదేహాన్ని అతని ఇంటి ముందు పడేసి వెళ్లిపోయారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోల్‌కు చెందిన జయప్రకాష్ (22) అనే యువకుడు బొల్లారం కేబీఆర్ కాలనీలో ఉంటున్నారు. తాపీ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.

ఈ క్రమంలో జయప్రకాష్‌ను హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.. సోమవారం తెల్లవారుజామున శవాన్ని అతని ఇంటిముందు పడేసి పోయారు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను గుర్తించేందుకు ఇంటి సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలను జల్లడ పడుతున్నారు.

# ఈ 14న కొత్తగూడెం క్లబ్‌లో బెంచ్ ప్రెస్ పోటీలు

కొత్తగూడెం సెప్టెంబర్ 8: ఈ నెల 14వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలు జరుగనున్నట్లు జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేశ్ తెలిపారు. ఈ మేరకు నిర్వాహకులు సోమవారం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజును మర్యాద పూర్వకంగా కలిసి పోటీలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రస్తుత ఆధునిక, పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అందులో భాగంగా జిల్లాలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంలో జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమీవుద్దీన్, జెల్లా రాజేశ్, కెడం లారెన్స్ పాల్గొన్నారు.

# 9 నుంచి అఖిల భారత జైల్ డ్యూటీ మీట్-2025




హైదరాబాద్, సెప్టెంబర్ 8: తెలంగాణ జైలు, సవరణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 7వ అఖిల భారత జైల్ డ్యూటీ మీట్-2025ను ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు నగరంలోని ఆర్పీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర జైళ్లు, సవరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రాతెలిపారు.

21 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 1300 మందికి పైగా జైలు సిబ్బంది పాల్గొననున్నట్లు ఆమె పేర్కొన్నారు. 9న ఉదయం 9.30 గంటలకు హిమాయత్‌సాగర్‌లోని పోలీస్ అకాడమీలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, డీజీపీ డాక్టర్ జితేందర్ హాజరై డ్యూటీమీట్-2025ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : కదారి నరేష్

కుభీర్, సెప్టెంబర్ 8: ప్రభుత్వ బడుల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు తమ సంస్థ కృషి చేస్తోందని గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కదారి నరేష్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం నిగ్వా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 30 వేలు విలువచేసే శుద్ధ జల యంత్రం, సోనారిలోని ప్రాథమికోన్నత పాఠశాలకు రూ. 15 వేలు విలువచేసే స్మార్ట్ టీవీని టెంటమాస్ మెగాసన్ సంస్థ, గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో చదువుకునే పేద విద్యార్థులకు సైతం సౌకర్యాలను కల్పించాలని సదుద్దేశంతో మండలంలో చాలా పాఠశాలల్లో సౌకర్యాలను కల్పించినట్లు వివరించారు.

తమ సంస్థ ద్వారా వృద్ధులు, అర్హత ఉండి ఆర్థికంగా వెనుకబడి చదువుకోలేని విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఎంఈవో విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని పలు పాఠశాలలకు స్మార్ట్ టీవీలు, విద్యార్థులకు ఉపయోగపడే బ్యాగులు, శుద్ధ జల యంత్రాలు అందిస్తున్న జీఎస్ఎఫ్ సంస్థ సేవలు మరువలేనివని అన్నారు.

ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు చైర్మన్ కదారి నరేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, సురేష్, ఫౌండేషన్ సభ్యులు జి.రాజేశ్వర్, నాగభూషణ్, దత్తాద్రి, రోహిత్ ధర్మసేన, సాయికృష్ణ, మాజీ సర్పంచ్ గుంచెట్టి రాజు, మాజీ ఎంపీటీసీ దేవిదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నదిలోకి దూసుకెళ్లిన కారు.. ఇద్దరు పోలీస్ ఆఫీసర్స్ మృతి.. మహిళా కానిస్టేబుల్ గల్లంతు..!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:వాహనం అదపుతప్పి నదిలోకి దూసుకెళ్లిన ఘటనలో ఇద్దరు పోలీస్ అధికారులు మరణించారు. ఒక మహిళా కానిస్టేబుల్ గల్లంతయ్యారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గల్లంతైన మహిళా కానిస్టేబుల్ కోసం గాలింపు కొనసాగుతోంది.

వివరాల్లోకి వెళ్తే.. చింతామన్ ఏరియాలో ఏరియాలో 14 ఏళ్ల బాలిక కనిపించకుడా పోయిందనే సమాచారం అందడంతో.. ఉన్హెల్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి అశోక్ శర్మ, ఎస్ఐ మదన్‌లాల్ నినామా, మహిళా కానిస్టేబుల్ ఆర్తి పాల్ తెలుపురంగు పోలీస్ కారులో చింతామన్ బయలుదేరారు. డ్రైవింగ్ చేస్తున్న ఆర్తి పాల్ నియంత్రణ కోల్పోవడంతో కారు అదుపుతప్పి షిప్రా నదిలోకి దూసుకెళ్లింది.

సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. రెస్క్యూ టీమ్స్ సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. అశోక్ శర్మ, మదన్‌లాల్ మృతదేహాలను వెలికితీశారు. అయితే కారు నడిపిన ఆర్తీపాల్ ఆచూకీ లభ్యం కాలేదు. దాంతో ఆమె కోసం సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# కాంగ్రెస్ నాయకుల మెప్పు కోసం బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు : మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి




నల్గొండ, సెప్టెంబర్ 8: కాంగ్రెస్ నాయకుల మెప్పు కోసం పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బానాయిస్తున్నట్లు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పోలీసులు చట్టాన్ని అతిక్రమించి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ ఏకపక్షంగా బీఆర్ఎస్ వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నల్లగొండ టూ టౌన్ పోలీసుల తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. అక్రమ కేసులపై సోమవారం నల్లగొండ డీఎస్పీని కలిసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా నిన్న రాత్రి జరిగిన చిన్న గలాటాతో ఘర్షణ పడ్డ ఇరువర్గాల వారు ఎవరికి వారు సమదాయించుకుని వెళ్లిపోయారు. కాగా టూ టౌన్ సీఐ, ఎస్ఐ.. నార్కట్‌పల్లికి చెందిన మట్టిపల్లి మణికంఠను బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వారు తాము కేసు పెట్టం అన్నా వినకుండా, బెదిరించి వారిచేత రాత్రి 12 గంటల సమయంలో బలవంతంగా పిటిషన్ రాయించుకున్నట్లు తెలిపారు.

నల్లగొండకు చెందిన బబ్లు, తదితరులపై కేసు పెట్టి వారిని రాత్రి నుండి పోలీస్ స్టేషన్ లాకప్ లో పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు. ఇందులో బబ్లు అన్న కాంగ్రెస్ పార్టీ అని అతడిని వెంటనే విడిచిపెట్టినట్లు తెలిపారు. ఇదేమి విధానమని కాంగ్రెస్ పార్టీ నాయకుల మెప్పు కోసం నల్లగొండ టూ టౌన్ పోలీసులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే అతడిని విడిచిపెట్టి, వారిపై పెట్టిన కేసును వెంటనే విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. మొన్న పట్టణంలోని జరిగిన ఒకటో నంబర్ గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమంలో కూడా టూ టౌన్ సీఐ మితిమీరి ప్రవర్తించారన్నారు. విగ్రహ దాతగా వారి ఆహ్వానం మేరకు తాను అక్కడికి వెళితే తనను లోనికి వెళ్లకుండా అడ్డుకున్నాడని, ఇలాంటి పోలీసుల వల్ల డిపార్ట్‌మెంట్‌కు చెడ్డ పేరు రావడమే కాకుండా, ప్రశాంతంగా ఉన్న పట్టణంలో గొడవల సృష్టికి మూలం అవుతున్నట్లు తెలిపారు.

ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే పోలీసులు ఈ విధంగానే కాంగ్రెస్ ఏకపక్ష వ్యవహార శైలి మానుకోకుంటే ప్రజల తిరుగుబాటు ఎదుర్కోవాల్సి వస్తుందని కంచర్ల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ పార్టీ మందడి సైదిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ, నల్లగొండ మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, గుండెబోయిన జంగయ్య, మామిడి పద్మ, కంచర్ల విజయ రవిచంద్ర, అనిల్ పాల్గొన్నారు.

# కలకత్తాలో సెప్టెంబర్ 15న కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025ని ప్రారంభించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:భారత సాయుధ దళాలు సెప్టెంబర్ 15 నుంచి 17 వరకు కలకత్తా, పశ్చిమ బెంగాల్ లో కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ (సీసీసీ)-2025ని నిర్వహించనున్నాయి. "సంస్కరణల సంవత్సరం - భవిష్యత్తులోకి ప్రయాణం" అనే థీమ్ తో ఈ సమావేశం జరగనుంది. ప్రధానమంత్రి ప్రారంభించనున్న ఈ సమావేశానికి రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, రక్షణ శాఖ కార్యదర్శి, త్రివిధ దళాధిపతి హాజరవుతారు. ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాల అధికారులతో పాటు ఇతర మంత్రిత్వ శాఖల కార్యదర్శులు కూడా పాల్గొనే అవకాశం ఉంది.

సంస్కరణలు, పరివర్తన, మార్పు, కార్యాచరణ సంసిద్ధతపై సీసీసీ 2025 దృష్టి సారించనుంది. ఇవి సంస్థాగత సంస్కరణలు, లోతైన సమన్వయం, సాంకేతిక ఆధునికీకరణ పట్ల సాయుధ దళాల నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. అదే సమయంలో, బహుళ రంగాల కార్యకలాపాల సంసిద్ధతను సూచిస్తాయి. సంక్లిష్టంగా మారుతున్న భౌగోళిక-వ్యూహాత్మక పరిణామాల మధ్య చురుకైన, నిర్ణయాత్మక సాయుధ దళాలను మరింత బలోపేతం చేసేందుకు చర్చలు జరగనున్నాయి. సమ్మిళిత భాగస్వామ్య పద్ధతిని కొనసాగిస్తూ, సాయుధ దళాల్లోని వివిధ స్థాయిల అధికారులు, సిబ్బందితో ముఖాముఖి చర్చలను ఈ సదస్సు నిర్వహిస్తుంది. దీనివల్ల... క్షేత్ర స్థాయి అభిప్రాయాలు ఉన్నతస్థాయి చర్చలకు మరింత విలువను జోడిస్తాయి.

సీసీసీ అనేది సాయుధ దళాల అత్యున్నత స్థాయి సమాలోచన వేదిక. ఇది దేశంలోని అత్యున్నత పౌర, సైనిక నాయకత్వం ఒకచోట చేరి, ప్రాథమికంగా, వ్యూహాత్మకంగా అభిప్రాయాలు పంచుకోవటానికి సహకరిస్తుంది.

# స్వదేశీపైనా, ఆత్మనిర్భర్ భారత్‌పైనా ప్రత్యేకశ్రద్ధ అత్యవసరం

## - వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:ప్రపంచానికి ఎంత పెద్ద సమస్య వచ్చినా, భారత్ మాత్రం స్థిరంగా ఉంటుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అన్నారు. ఈఈపీసీ ఇండియా 56వ జాతీయ పురస్కారాల కార్యక్రమంలో ఈ రోజు ఆయన ప్రసంగించారు. ఎలాంటి సంక్షోభానికైనా ఎదురొడ్డి నిలిచే బలం మన దేశానికి ఉందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వాణిజ్య సంస్థలు స్వదేశీ ఉత్పాదనలపై దృష్టి కేంద్రీకరించాలని, ఇది భారత అభివృద్ధికి తోడ్పడడంతో పాటు దేశ ఆర్థిక భద్రతను పటిష్ఠపరుస్తుందని స్పష్టం చేశారు. భారత్ ఎగుమతులపైనా, దిగుమతులపైనా- విదేశీ నియంత్రణలుంటాయన్న సంగతి ఇటీవలే తెలిసిందనీ, ఈ చర్యల వల్ల వాణిజ్యానికి అడ్డంకులు ఎదురవుతాయన్నారు. ఈ కారణంగా, స్వావలంబన యుక్త భారత్ దిశగా అడుగులు వేయడంపై మరింతగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

నవకల్పనకు పెద్దపీట వేయాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆగస్టు 15న చెబుతూ, స్వదేశీ వస్తువులను ఆదరించాలని ప్రముఖంగా ప్రస్తావించినట్లు శ్రీ గోయల్ గుర్తు చేశారు. దేశంలో తయారు చేసిన ఉత్పాదనలపై వాణిజ్య సంస్థలతో పాటు 140 కోట్ల మంది భారతీయులు దృష్టిపెట్టాలని ఆయన అన్నారు. దిగుమతులపై ఆధారపడుతున్న వాణిజ్య సంస్థలు ముడిపదార్థాలను దేశంలోనే కొనుగోలు చేస్తూ, తుది ఉత్పాదనలను తీర్చిదిద్దడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని ఆయన సూచించారు.

రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చారు. ఆమె తన ప్రసంగంలో భారత్ ఇంజినీరింగ్ ఎగుమతులను ప్రస్తావిస్తూ, ఈ ఎగుమతులు కొన్ని దశాబ్దాల వ్యవధిలోనే అధికం అయ్యాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలపరచడంలో, ప్రపంచంలో భారత్ స్థాయిని పెంచడంలో ఎగుమతులకు ఎంత ప్రాధాన్యం ఉందో కూడా ఆమె వివరించారు.

వాణిజ్యం, ఎంఎస్ఎంఈ రంగాలపై భారత్ బలం ఆధారపడి ఉందనీ, ఈ రంగాలు దేశ వాణిజ్యానికి వెన్నెముకగా ఉన్నాయనీ శ్రీ గోయల్ ప్రధానంగా చెప్పారు. భారత్ అంతకంతకు మరింత బలపడుతోందని, ఎవరిముందూ తలొగ్గబోదని, మన ఆత్మవిశ్వాసానికి తిరుగులేదని ఆయన అన్నారు. ఈఈపీసీ ప్రస్థానాన్ని మంత్రి ప్రస్తావిస్తూ, 1955లో ఎగుమతుల విలువ ఒక కోటి యూఎస్ డాలర్లు ఉంటే ప్రస్తుతం 11,600 కోట్ల యూఎస్ డాలర్లకు ఎగబాకిందని తెలిపారు. కాలం గడిచే కొద్దీ, ఇంజినీరింగ్ రంగం మరింత భారీ లక్ష్యాలతో 'ఇంతింతై వటుడింతయై..' అన్న చందంగా వృద్ధి చెందగలదని ఆయన చెప్పారు.

భారత్‌పై తనకు పూర్తి నమ్మకం ఉందని మంత్రి అన్నారు. "జీరో డిఫెక్ట్, జీరో ఎఫెక్ట్" అనే ఆదర్శవాక్యం గొప్ప ఫలితాలను అందించగలుగుతుందని చెప్పారు. భారత్‌లో నాణ్యమైన ఉత్పాదనలను తయారు చేయడంతో పాటు వాటిని ప్రపంచం నలుమూలలా విక్రయించేందుకు చర్యలు ప్రయత్నించాలని ఆయన ఉద్ఘాటించారు. ఇండియాను ఇవాళ ప్రపంచదేశాలు భరోసానిచ్చే భాగస్వామిగా భావిస్తున్నాయనీ, ఆ స్థాయిని కాపాడుకోవడం ముఖ్యమన్నారు. స్థిరత్వం తాలూకు ప్రయోజనాలు ఎంత విస్తృతమైనవో భారత్‌కు తెలుసని చెప్పారు. బాధ్యత గల అంతర్జాతీయ సమాజ సభ్యదేశంగా భారత్ ప్రకృతి పరిరక్షణ బాధ్యతను గుర్తించిందనీ, ప్యారిస్‌లో 'కాప్21'ని నిర్వహించిన సందర్భంగా ఎన్‌డీసీ పక్షాన ఇండియా చేసిన వాగ్దానాలను మరచిపోలేదనీ, అంతర్జాతీయ సుస్థిరత్వం దిశగా ప్రయాణించడంలో వరుస సంవత్సరాల్లో అగ్రగామి మూడు స్థానాల్లో ఇండియా నిలిచిందనీ మంత్రి తెలిపారు.

భారత్ బలహీనమైన అయిదు ఆర్థికవ్యవస్థల్లో ఒకటిగా ఉన్న స్థాయి నుంచి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో అగ్రగామి అయిదు దేశాల్లో ఒకటిగా అవతరించిందని శ్రీ గోయల్ తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మన దేశానిదేనని కూడా ఆయన వివరించారు. గడచిన మూడు నెలల్లో, దేశం 7.8 శాతం జీడీపీ వృద్ధిని సాధించిందని ఆయన చెబుతూ ఇది ప్రపంచ రికార్డని అభివర్ణించారు.

జీఎస్టీ రేట్లను తగ్గించడంతో పాటు సరళతరం చేసి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ.. మన దేశంలో డిమాండుకు ఉత్తేజాన్ని అందించారని మంత్రి అన్నారు. దీంతో ఉద్యోగులకు కొత్త అవకాశాలతో పాటు ఆదాయం పెరుగుతుందని చెప్పారు. బలమైన ఆర్థిక వ్యవస్థలో మౌలిక సదుపాయాలపై చేసే ఖర్చుతో పాటు వినియోగదారుల పరంగా గిరాకీ.. ఈ రెండూ పెరిగితే, ప్రపంచ శక్తిగా భారత్ అభివృద్ధి చెందకుండా, ప్రపంచంలోని ఏ శక్తీ మనల్ని ఆపజాలదని కూడా శ్రీ గోయల్ వ్యాఖ్యానించారు.

ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి ఫలాలను అందరికీ సమానంగా అందించడం ఎంతో ముఖ్యమని శ్రీ పీయూష్ గోయల్ చెప్పారు. జీఎస్టీ రేట్లను తగ్గించినందువల్ల కలిగే ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తి స్థాయిలో తప్పక బదలాయించాలని, అభివృద్ధి ఫలాలు దేశంలో అందరికీ అందేటట్లు చూడడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ పునాదిని బలపరిచేట్లు చూడాలన్నారు. భారత్ ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తూ వివిధ రంగాలు ఒకదానికొకటి మద్దతివ్వడం ద్వారా సమ్మిళిత వృద్ధి దానంతట అదే నవోదవుతుందన్నారు. స్థిర ప్రాతిపదిక కలిగిన, సమ్మిళితమైన అభివృద్ధికి ప్రపంచంలో ఒక ఆదర్శ నమూనాగా భారత్ మారుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# బ్రాహ్మణ పరిషద్ కార్యవర్గం లో శ్రీ వైష్ణవులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలి

## - శ్రీ వైష్ణవ రాష్ట్ర సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్ సెప్టెంబర్ 8 (ఏక ప్రెస్ న్యూస్ ) ;ప్రభుత్వం త్వరలో నియామకం చేయబోయే " బ్రాహ్మణ పరిషద్ " కార్యవర్గం లో, శ్రీ వైష్ణవులకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్యమంత్రి రేవేందర్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు "శ్రీ వైష్ణవ రాష్ట్ర సేవా సంఘం విజ్ఞప్తి చేసింది.ఔ

ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి, వీచర కృష్ణ ఒక ప్రకటనవిడుదల చేసారు. రాష్ట్రం లో, శైవ ఆలయాల తో సమానంగా, వైష్ణవ ఆలయాలు కూడా ఉన్నాయని, సంఖ్యా బలంలో కూడా, శ్రీ వైష్ణవులు బ్రాహ్మణులతో సమంగా ఉన్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని పేర్కొన్నారు. శ్రీ వైష్ణవులకు అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించడం ద్వారా, రాష్ట్రం లో వైష్ణవ సాంప్రదాయన్ని అనుసరించే కొట్లాది మందిని గౌరవించినట్లు అవుతుందని పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన బైకు.. ముగ్గురు దుర్మరణం

మహారాష్ట్ర సెప్టెంబర్ 8:ర్టీసీ బస్సు ను బైకు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. మహారాష్ట్ర లోని నాసిక్ జిల్లా లో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వివరాల్లోకి వెళ్తే.. సుకాంత్‌మాన్ గ్రామానికి చెందిన గోవింద్ కాలు పవార్, వికాస్ జైరామ్ మాలి, రోషన్ దయారామ్ మాలి అనే ముగ్గురు వ్యక్తులు బైకుపై వెళ్తూ.. మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పోరేషన్ కు చెందిన బస్సును ఢీకొట్టారు. బస్సు నందుర్బార్ నుంచి పాల్ఘర్ జిల్లాలోని వసాయ్‌కి వెళ్తుండగా తహరాబాద్-సతానా రహదారిపై వనోలి గ్రామం సమీపంలో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో బైకుపై ఉన్న ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు.

ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. బైకు నడుపుతున్న వ్యక్తి నియంత్రణ కోల్పోయి బస్సును ఢీకొట్టడంవల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పారు.

# తెలంగాణ జాగృతిలో చేరిన బీసీ ఉద్యమ నేత కోలా శ్రీనివాస్.




హైద్రాబాద్ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్)బీసీల కోసం పోరాటం చేస్తున్న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసే పోరాటం అలుపెరుగని పోరాటమని ఎన్ని అడ్డంకులు వచ్చినా పట్టు విడవకుండా గత 19 నెలలుగా బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ అదే విధంగా పూలే విగ్రహం కులగనన ప్రతి విషయంలో కూడా ఎక్కడ కూడా వెను తిరగకుండా పోరాటం చేస్తూ బీసీ లకు రాజ్యాధికారం రావాలని ఆకాంక్షతో ఆమె చేస్తున్న పోరాటం మరువలేనిది

తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం.అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఓ:అ ఆబె. సంగం . తెలంగాణ వాణిజ్య వర్ధక సంఘ రాష్ట్రకన్వీనర్ కోలా శ్రీనివాస్ అన్నారు. గత 30 సంవత్సరాలుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న నేను బీసీలకు రాజ్యాధికారం ఇంతవరకు రాలేదు. మా ఎంబిసి సంచార జాతుల కోసం ఇంతవరకు ఎవరు కూడా అసెంబ్లీ శాసన మండలిలో మాకు న్యాయం కలిగే విధంగా ఎవరూ మాట్లాడలేరు కానీ కల్వకుంట్ల కవిత సంచార జాతులకు ఆబె సర్టిఫికెట్లు ఇవ్వాలని శాసనమండలిలో మాట్లాడిన మాటలు నిజంగా మా జీవితాలకు ఒకవెలుగునిస్తుందని ఆశాభావంతో కచ్చితంగా మాలాంటి సంచార జాతుల ఎంబీసీలకు :అ లకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగా కవిత చేసే పోరాటానికి పూర్తిగా మద్దతిస్తూ ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు అదేవిధంగా మేధావులు కుల సంఘ నాయకులు రాజకీయంగా నాయకులు మీ వెంట మేమున్నామని రావటం నిజంగా సంతోషకరామన్నారు. సామాజిక తెలంగాణ బహుజన తెలంగాణ గా భావించి మేము జాగృతి సంస్థ లో చేరడం జరిగిందని టిలిపారు. మమ్మల్ని గుర్తించి ఉన్నత స్థానం కల్పించినందుకు కవితక్కకి కోలా శ్రీనివాస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# భవిష్యత్తులో ముఖ్యమంత్రి మహేష్ కుమార్ గౌడ

## -వరంగల్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్)తెలంగాణ తల్లి సోనియమ్మ ఆశీస్సులతో రాహుల్ గాంధీ నాయకత్వంలోతెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజన్న శ్రీహరి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గత ఒక సంవత్సరం కాలంలో మహేష్ కుమార్ గౌడ్ గారు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించారని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గ్రామ స్థాయి నుంచి మండలాలు, డివిజన్లు, జిల్లాల వరకు విజయవంతంగా చేరవేయడంలో మహేష్ కుమార్ గౌడ్ గారి పాత్ర విశేషంగా నిలిచిందని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆశీస్సులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆదరణ, జాతీయ నాయకులు మల్లికార్జున్ ఖర్గే గారు, సోనియా గాంధీ , రాహుల్ గాంధీ ఆశీస్సులతో మహేష్ కుమార్ గౌడ్ బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తుంది. అదే దిశగా "బీసీకి ముఖ్యమంత్రి" అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు అవకాశం దక్కుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు . ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ లో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ అధిష్టానం ఆశీర్వాదాలు ఉండాలని రాజనాల శ్రీహరి విజ్ఞప్తి చేశారు.

# వృద్ధ మహిళ వైద్యానికి వెస్సో సాయం

విజయవాడ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );విజయవాడ దుర్గాపురం నివాసి శ్రీమతి చేవూరి భాగ్యలక్ష్మి (58) గత కొన్ని నెలలుగా కుడి కన్ను ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. వైద్యపరీక్షల అనంతరం ఆమెకు రెటీనా సమస్యలు మరియు కాటరాక్ట్ ఉన్నట్లు, సర్జరీ చేయకుంటే పరిస్థితి క్లిష్టమయ్యే అవకాశం ఉందని డాక్టర్లు నిర్ధారించారు. శస్త్రచికిత్స ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేయవలసి ఉన్నప్పటికీ, పేషెంట్ స్వయంగా భరించాల్సిన వైద్య పరీక్షలు, ఇంజక్షన్, ఔషధాల కొరకు సుమారు 30,000/-లు అదనంగా అవసరమవు తున్నది.ఆమె భర్త శ్యామ్ సుందర రావు (65) వృత్తి రీత్యా టైలర్. వృద్ధాప్యం మరియు మధుమేహ సంబందిత అనారోగ్యంతో పని చేయలేక పోతున్నారు. అర్హులైనప్పటికీ, వారికి వృద్ధాప్య పించను రావడం లేదు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా శ్రీమతి భాగ్యలక్ష్మి తన శస్త్రచికిత్సను వాయిదా వేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆమె శస్త్రచికిత్స విజయవాడ ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి లో జరగనుంది. ఈ నేపథ్యంలో, ఆమె కుమార్తె ప్రియ స్థానిక నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ ను సంప్రదించి ఆర్థిక సహాయం కోరారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో భాగ్యలక్ష్మి కి 40,000/-ల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ వైద్య ఖర్చుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న భాగ్యలక్ష్మి కి సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. భాగ్యలక్ష్మి గారి కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి చలించి, వారి కుటుంబానికి 'ప్రత్యేక విరాళం' గా 10,000/-లు అందజేసిన బ్రహ్మశ్రీ కొచ్చెర్ల సూర్య భాస్కర రావు గారికి ధన్యవాదములు తెలిపారు.

# శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధన గిరి ప్రదక్షిణ

## -స్వర్ణగిరి గిరి ప్రదక్షిణలో ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి



యదాద్రి భువనగిరి / యాదగిరి గుట్ట సెప్టెంబర్ 8 : పురాణాల ప్రకారం గిరి ప్రదక్షిణ అన్నది ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధన అని ,పాపాలను హరించి మోక్షం సిద్ధిస్తుందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. శ్రవణ నక్షత్రం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి పుణ్యక్షేత్రంలో ఐవీఎఫ్ నాయకులు కుక్కుటకు చంద్రశేఖర్ , బిజ్జాల శ్రీనివాస్ , లెంకలపల్లి శ్రీనివాస్ , తాటిపల్లి రవీందర్ తో కలిసి ఆయన గిరిప్రదక్షిణ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ స్వర్ణగిరి పుణ్యక్షేత్రం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతోందని అన్నారు. శ్రావణ నక్షత్రం కూడా తోడు కావడంతో ఈ ప్రదక్షిణ మరింత ఆధ్యాత్మిక ముక్తి మార్గానికి దోహదపడుతోందని అన్నారు. ఈ గిరిప్రదక్షిణ లో శ్రీ స్వామివారి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆ దేవదేవున్ని భజిస్తూ.. స్మరిస్తూ... కొనసాగిన ఈ ప్రదక్షిణ ఒక ఆధ్యాత్మిక ప్రవాహంలా కనిపించింది.

# సత్కారాలు బాధ్యతల సంకేతాలు

## -సన్మాన గ్రహీత ముడుంబై జయమోహనాచార్య



హైదరాబాద్, సెప్టెంబర్ 8(ఎక్స్ ప్రెస్ న్యూస్);భుజాల మీద కప్పే శాలువాలు.. చేసే సత్కారాలు బాధ్యతలను గుర్తు చేస్తాయని విశ్రాంత ఉపాధ్యాయుడు ముడుంబై జయమోహనాచార్య అన్నారు.

హైదరాబాద్ బోడుప్పల్ లక్ష్మి నగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కూడా జరిపి.. సమాజ వికాసానికి తోడ్పడుతున్న ఉపాధ్యాయులను సన్మానించి విద్యాభివృద్ధిపై తమకున్న మక్కువను నిర్వాహకులు చెప్పకనే చెప్పారు. యాదగిరిగుట్టకు చెందిన జయమోహనాచార్య మండల విద్యాధికారిగా పదవీ విరమణ చేశారు. తన శేష జీవితాన్ని సమాజ సేవకు అంకితమిస్తూ వయోవృద్ధుల సంక్షేమం కోసం తీవ్రంగా పాటుపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ( టాస్కా) యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్షుడిగా పని చేస్తూ... గ్రామాల్లో కమిటీ సభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహిస్తూ వృద్ధుల సంక్షేమం కోసం.. వారి హక్కుల కోసం... ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వివరిస్తూ వస్తున్నారు.. ఒక ఉపాధ్యాయునిగా ఎంతోమందిని సరస్వతీ పుత్రులుగా ఆయన తీర్చిదిద్దారు ...అందుకే తాము గురువుగా భావిస్తూ ముడుంబై జయమోహనాచార్య ను సన్మానిస్తున్నామని లక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షులు రేఖాల లక్ష్మినారాయణ తోపాటు కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు ఉపాధ్యాయులను కూడా కమిటీ సన్మానించింది.

# పిస్టల్‌తో ఆడిన బాలుడు.. ప్రమాదవశాత్తు కాల్చుకుని మృతి

జైపూర్, సెప్టెంబర్ 8:ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలుడు తండ్రికి చెందిన పిస్టల్‌తో ఆడాడు. ప్రమాదవశాత్తు తనను తాను కాల్చుకున్న ఆ చిన్నారి మరణించాడు. ఒక్కగానొక్క కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు విషాదంలో మునిగిపోయారు. రాజస్థాన్‌లోని కోట్‌పుట్లి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. విరాట్‌నగర్ ప్రాంతంలోని చిటౌలి కా బర్దా గ్రామానికి చెందిన ముఖేష్ ఆదివారం తన భార్యతో కలిసి బయటకు వెళ్లాడు. వారి ఐదేళ్ల కుమారుడు దేవాన్ష్ ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు.

కాగా, ఇంట్లో ఆడుకుంటున్న ఆ బాలుడు ఒక బాక్స్‌లో ఉన్న తండ్రికి చెందిన పిస్టల్‌ను బయటకు తీశాడు. దానితో ఆడిన అతడు ప్రమాదవశాత్తు ట్రిగర్ నొక్కి తనను తాను కాల్చుకున్నాడు. గన్ పేలుడు శబ్దం విన్న పొరుగువారు ఆ ఇంటికి చేరుకున్నారు. దేవాన్ష్ రక్తం మడుగుల్లో ఉండటం చూసి షాకయ్యారు. ఆసుపత్రికి తరలించగా ఆ బాలుడు మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. దీంతో దేవాన్ష్ తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు.

మరోవైపు పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం బాలుడి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సమాజ మార్గదర్శకులు గురువులు : ఎంపీడీఓ సుమలత

నల్లగొండ, సెప్టెంబర్ 08 : గురువులు సమాజ మార్గదర్శకులని, జీవితానికి వెలుగు బాటను ప్రసాదించే గురువు రుణాన్ని శిష్యుడు ఏ రూపంలోనూ తీర్చుకోలేడని కనగల్ ఎంపీడీఓ సుమలత, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి అంటే ఏదో నాలుగు పాఠాలు చెప్పామా, వెళ్లామా అని కాకుండా కొంతమంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కొత్త వరవడికి శ్రీకారం చుడుతున్నా రన్నారు. విద్యార్థులకు మూస ధోరణిలో కాకుండా వినూత్నమైన పద్ధతిలో బోధించడం వల్ల సులువుగా అర్థమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కాంతయ్య, జలంధర్ రెడ్డి, రూప, శైలజ, ప్రసన్న, సుమలత, సంజీవ్, పాల్గొన్నారు.

